RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా అర్సి ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి178 పేజీలు 04శనివారం13 డిసెంబర్2025




## గ్లోబల్ ఎకనమిక్ హబ్‌గా విశాఖ

మన సాక్షి గొంతుక డెస్క్ పరిశ్రమలు, ఐటీ, టూరిజం, అర్బన్ డెవలప్‌మెంట్, గ్రీన్ ఎనర్జీ, మౌలిక వసతులు ఇలా అన్ని విధాలా విశాఖ రీజియన్ అభివృద్ధి కావాలని నిర్దేశించారు.విశాఖను మురికి వాడలు లేని నగరంగా తీర్చిదిద్దాలని, వీఈఆర్ అభివృద్ధికి అవసరమైన భూ సేకరణను వివాదాలు లేకుండా జరపాలని అధికారులకు సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు. విశాఖ, అమరావతి, తిరుపతి ఇలా 3 ఎకనమిక్ రీజియన్లుగా మొత్తం రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు




## ఉపాధి హామీ పథకం పేరు మార్పు

మన సాక్షి గొంతుక డెస్క్ నరేంద్ర మోదీ సర్కార్ మరో సంచలన నిర్ణయానికి తెరలేపింది. ఉపాధి హామీ పథకం పేరును మార్చేసింది. ఇప్పటివరకు మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంగా ఉన్న పేరును పూజ్య బాపు గ్రామీణ రోజ్‌గార్ యోజనగా మార్చుతూ నిర్ణయం తీసుకుంది.పేరు మార్పుకు కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. అంతేకాకుండా ఉపాధి హామీ పథకంలో భాగంగా ఇప్పటివరకు ఉన్న పనిదినాలను 100 నుంచి 125 రోజులకు పెంచింది. ఇక ఉపాధి హామీ కూలీల వేతనాలను కూడా పెంచింది. ఇక పథకానికి రూ.1.51 లక్షల కోట్లను కేటాయిస్తూ.. నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## భారీగా రేషన్ కార్డులు రద్దు..

మన సాక్షి గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్‌లో నకిలీ రేషన్ కార్డుల ఏరివేత ప్రక్రియలో కీలక చర్యలు తీసుకుంది. 2025 అక్టోబర్ నాటికి 50,681 రేషన్ కార్డులు రద్దు చేసినట్లు కేంద్ర వినియోగదారుల శాఖ వెల్లడించింది.కేవైసీ ప్రక్రియ ద్వారా ఒక్క రేషన్ కార్డును కూడా రద్దు చేయలేదని స్పష్టం చేసింది. ఈ ప్రక్రియలో అనర్హులపై చర్యలు తీసుకొని, నకిలీ పత్రాలతో రేషన్ కార్డులు పొందినవారు, అధిక ఆదాయం ఉన్నప్పటికీ రేషన్ కార్డులు కొనసాగిస్తున్నవారు గుర్తించబడ్డారు. రేషన్ కార్డుల పరిశీలన ద్వారా ఈ రద్దు చర్యలు తీసుకున్నారు





## వాషింగ్టన్‌లో రికార్డు స్థాయి వరదలు

మన సాక్షి గొంతుక డెస్క్ కొన్ని రోజుల నుంచి కురుస్తున్న కుండపోత వర్షాల కారణంగా వాషింగ్టన్ రాష్ట్రంలో రికార్డు స్థాయిలో వరదలు సంభవించాయి. ఈ వరదల్లో కొన్ని వంతెనలు, రెండు ఇళ్లు పునాదులతో సహా కొట్టుకునిపోయాయి.అనేక కుటుంబాలు ఇళ్లపై కప్పులపై చిక్కుకునిపోయాయి. ఈ వరదలు మరింత ఉగ్రరూపం దాల్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ వరదల కారణంగా వాషింగ్టన్‌లో అత్యవసర పరిస్థితి విధించారు. కనీసం 15 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని గవర్నర్ బాబ్ ఫెర్గూసన్ సంబంధిత అధికారుల్ని ఆదేశించారు.

## యూపీఐ సేవలు రెండు రోజులు బంద్

మన సాక్షి గొంతుక డెస్క్ మొబైల్, నెట్ బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండవు. 13వ తేదీ కొన్ని గంటల పాటు అందుబాటులో ఉండవని హెచ్‌డీఎఫ్‌సీ ప్రకటించింది. 13వ తేదీ ఉదయం 2.30 గంటల నుంచి 6.30 గంటల వరకు మొబైల్, నెట్ బ్యాంకింగ్ సేవలు ఆగిపోతాయని వెల్లడించింది. ఇక డిసెంబర్ 21న ఉదయం 2.30 గంటల నుంచి 6.30 గంటటల వరకు నిలిచిపోనున్నాయి. మెయింటనెన్స్ కారణంగా సేవలు అందుబాటులో ఉండవని స్పష్టం చేసింది.




## ఢిల్లీ వాయు కాలుష్యంపై చర్చ జరగాలి



మన సాక్షి గొంతుక డెస్క్ వాయు కాలుష్యంపై చర్చ జరగాలని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో చర్చకు ప్రతిపాదన పెట్టారు.

# సిపిఐ సర్పంచి మరియు వార్డ్ మెంబర్ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించండి..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 12 హైదరాబాద్ జిల్లాలో ఈనెల 14 మరియు 17 తేదీలలో జరగనున్న రెండో విడత మరియు మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తున్న సిపిఐ పార్టీ సర్పంచి అభ్యర్థులను మరియు వార్డ్ మెంబర్లను సిపిఐ మిత్రపక్షాల అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ మరియు బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నాడు వారు చిలుకూరు మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన భారీ ర్యాలీలో పాల్గొని ప్రసంగిస్తూ... సూర్యాపేట జిల్లాకు తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక స్థానం ఉన్నదని దొడ్డ నరసయ్య బొమ్మగాని ధర్మభిక్షం భీమిరెడ్డి నరసింహారెడ్డి మల్లు స్వరాజ్యం దేవులపల్లి వెంకటేశ్వరరావు ఉప్పల మాల్సూర్,దొడ్డ నారాయణరావు చింతలపూడి రాములు లాంటి మహోన్నత చరిత్ర కల నాయకులు జన్మించారని అలాగే చిలుకూరుకు విశిష్ట స్థానం ఉన్నదని అష్టమాంధ్ర మహాసభకు ఆతిధ్యవిచ్చిన ఈ నేలపై ఎర్రజెండా ఎగరాలంటే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలతో పాటు అగ్రవర్ణాలలోని అభ్యుదయవాదులు నిరుపేదలు ప్రజాస్వామ్యవాదులు ప్రజాతంత్ర వాదులు విద్యార్థులు యువజనలు కార్మికులు కర్షకులు మహిళలు రైతులు వ్యవసాయ కార్మికులు అన్ని వర్గాల ప్రజలు సిపిఐ పార్టీ అభ్యర్థి దొడ్డా మణి రమేష్ ను అఖండ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. చిలుకూరు తో పాటు జెర్రిపోతుల గూడెం నారాయణపురం చింతలపాలెం శాంతినగర్ అల్వాలపురం రంగాపురం గానుగ బండ వరదాపురం గ్రామాలలో సిపిఐ పార్టీ అభ్యర్థులు సర్పంచ్ లుగా పోటీ చేశారని అలాగే అనేక గ్రామాల్లో వార్డు మెంబర్లుగా ఉప సర్పంచ్ లు గా పోటీ చేస్తున్నారు అని ఆయా గ్రామాలలో సిపిఐ మిత్ర పక్షాలను కూడా అఖండ మెజార్టీతో గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు ప్రచారంలో సర్పంచి అభ్యర్థి దొడ్డ మణి రమేష్ సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యుడు సాయబెల్లి, సిలివేరు ఆంజనేయులు గీత పరివారాల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ కోటయ్య రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొడ్డ వెంకటయ్య బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు కస్తూరి సైదులు ఎస్కే హుస్సేన్ శ్రీకాకుళం బ్రహ్మం కాటూరి అంకులు బాలబోయిన రాంబాబు సోపాల కవిత దొడ్డ నాగేశ్వరరావు సిరాపురపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


# ప్రచారంలో దూసుకుపోతున్న చక్రపు శ్రీనివాస్...





మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 12 హైదరాబాద్ ములుగు జిల్లా నర్సాపూర్ గ్రామంలో మంత్రి సీతక్క అనుచరుడిగా గుర్తింపు పొందిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన చక్రపు శ్రీనివాస్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. మూడో విడత ఎన్నికల్లో భాగంగా నర్సాపూర్ గ్రామంలో శ్రీనివాస్ కు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ గ్రామంలో పేరుకుపోయిన సమస్యలు తనను ఎన్నుకున్న వెంటనే దశలవారీగా పరిష్కరిస్తానని సీతక్క సహకారంతో గ్రామాన్ని జిల్లాలోని మొదటి స్థానంగా నిలుపుతానని డ్రైనేజ్ నీరు రోడ్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపి పరిష్కార దిశగా ప్రయత్నం చేస్తానని ఆయన ప్రచారంలో చెప్పుకొచ్చారు ఈ కార్యక్రమంలో నర్సాపూర్ గ్రామ ప్రజలు మహిళలు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 12 హైదరాబాద్ ఏ అమావాస్యలో పుట్టినారో కానీఅడుగు అడుగున అవమానలేపలకా బలపం పట్టే మాచిట్టి సేతులకుఅడుగు అడుగున కష్టాలేకొందరికి కన్నవారు వుండికొందరికి ఎవరూ లేకపనికి బానిస అయిమసివారిన మోములోమోదమంటే ఎరగనివారుబడికి వెళ్లాల్సిన వయస్సులో భుజాన సంచి వేసుకునికాగితాలు ఏరుకుంటున్నారుతల్లిదండ్రులతో హోటల్లోసంతోషంగా విందు ఆరగించు వయస్సులోకప్పు సాసర్లు కడుగుతున్నారుచీవాట్లు చీదరింపులు దెబ్బలు వారికి ఇచ్చే సత్కారములుతిని పడేసిన ఎంగిలి మెతుకులువారి విందు బోజనాలుఈ పాపం కన్నవారిదిఈ శాపం మన అందరిదిరాయిని చులకన చేస్తేతట్టు తాకి కింద పడుతామురాయిని సరిఅయిన మార్గంలో పెడితేగొప్ప శిల్పంగా మారుతుందిబాలకార్మికులను చులకన చేస్తేగ్యాంగ్ లీడర్ అవుతారుబాలకార్మికులను అక్కునచేర్చుకుంటేదేశానికే దిక్సూచి అవుతారు బడి ఈడు పిల్లలని బడిలో చేరుద్దాంబంగరు భవితకు బాటలు వేద్దాంబాలలకు మంచిరోజులు రావాలని కోరుకుంటూరచన మంజుల పత్తిపాటిమాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్యాదాద్రి భువనగిరి జిల్లాతెలంగాణా రాష్ట్రం చరవాణి 9347042218

# రామగుండం ఫర్టిలైజర్ సమస్యలు, యూరియా సరఫరాపై కేంద్రాన్ని మరోసారి అప్రమత్తం చేసిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ



పెద్దపెల్లి జిల్లా.గోదావరిఖని పట్టణం. మన సాక్షి గొంతుకన్యూఢిల్లీజిరామగుండం ఫర్టిలైజర్ కార్పొరేషన్ సమస్యలపై కేంద్ర ఎరువుల మంత్రిత్వ శాఖకు మరోసారి లేఖ రాసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష.రాబోయే సాగు సీజన్ కోసం అవసరమైన యూరియా కేటాయింపు, రవాణా మరియు సరఫరా అంశాలపై ఈరోజు కేంద్ర ఎరువుల మంత్రిత్వ శాఖకు మరోసారి లేఖ రాసినట్లు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు. గత సంవత్సరం రాష్ట్రంలోని రైతులు ఎదుర్కొన్న ఎరువుల కొరత, సరఫరా లోపాలను దృష్టిలో ఉంచుకొని ఈసారి ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.రామగుండం ఫర్టిలైజర్ కార్పొరేషన్ (ఆర్ ఎఫ్ సి ఎల్) పునరుద్ధరణలో కాకా వెంకటస్వామి గారు డాక్టర్ వివేక్ వెంకటస్వామిగారు కీలక పాత్ర పోషించిన విషయాన్ని వారు మరోసారి గుర్తుచేశారు. అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ గారితో నేరుగా మాట్లాడి, సుమారు 10 వేల కోట్లు రుణమాఫీ చేయించుకోవడం ద్వారా ఈ ప్రాజెక్టు తిరిగి ఆపరేషన్ దిశగా సాగిందని పేర్కొన్నారు.అయితే, కర్మాగారం పూర్తి సామర్థ్యంతో పనిచేయకపోవడం పట్ల వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సంవత్సరానికి 13 లక్షల టన్నులు యూరియా ఉత్పత్తి చేయాల్సిన ఈ ప్లాంట్ కేవలం 9 లక్షల టన్నుల వరకు మాత్రమే ఉత్పత్తి చేస్తున్నదని, ఇది వ్యవస్థాపక లోపం మరియు యాజమాన్యం నిర్లక్ష్యానికి ఉదాహరణ అని అన్నారు. ఈ అంశంపై ఇప్పటికే ఆర్ ఎఫ్ సి ఎల్ మేనేజ్మెంట్‌తో స్పష్టమైన చర్చలు జరిగినట్టు తెలిపారు.అదేవిధంగా, రామగుండం వంటి భారీ పారిశ్రామిక కేంద్రం ఉన్నప్పటికీ ఆ సంస్థ యొక్క హెడ్ ఆఫీస్ నోయిడాలో ఉండటం అన్యాయం అని, దానిని రామగుండానికి మార్చాలని ఇప్పటికే పలు లేఖలు రాసి డిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై కూడా కేంద్ర ఎరువుల మంత్రికి ప్రశ్నలు లేవనెత్తినట్లు వివరించారు.కర్మాగారం తరచూ షట్‌డౌన్‌లు, రిపేర్లు, సాంకేతిక సమస్యలు ఎదుర్కొంటుండటం వల్ల ఉత్పత్తి తగ్గిపోవడం, ఉద్యోగావకాశాలు ప్రభావితమవడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి కర్మాగారం నిరంతరం సాఫీగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రిత్వ శాఖను కోరారు.ఆర్ ఎఫ్ సి ఎల్ పూర్తిస్థాయి విజయమే తెలంగాణ రైతులకు స్థిరమైన యూరియా సరఫరాకు మార్గం. కర్మాగారం బలోపేతం అయితేనే రైతుల కష్టాలు తగ్గుతాయి” అని పేర్కొన్నారు.ధన్యవాదాలుజి

# శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి

## కళ్యాణ మహోత్సవానికి ముస్తాబైన దేవాలయం



మన సాక్షి గొంతుక, కొమురవెల్లి: రేపే కొమురవెల్లి మల్లికార్జున స్వామి, మేడలా దేవి, కేతమ్మ దేవి ల కళ్యాణ మహోత్సవం సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలోని అత్యంత పుణ్యక్షేత్రమైన శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవము లో భాగంగా శ్రీ మల్లికార్జున స్వామి, మేడలా దేవి, కేతమ్మ దేవి ల కల్యాణము మహోత్సవం 14 డిసెంబర్ 2025 ఆదివారం రోజున ఉదయము 10:45 నిమిషములకు దేవాలయ తోట బావి వద్ద గల కళ్యాణమండప ప్రాంగణంలో కళ్యాణము జరుగుచున్నది. ఈ సందర్భంగా మల్లికార్జున స్వామి దేవస్థానంను పచ్చ తోరణాలతో మెరుస్తున్న లైటులతో అలంకరించబడింది. శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణానికి భక్తులు హైదరాబాద్, కరీంనగర్, వరంగల్ నుండి వచ్చి తరిస్తారు. అదేవిధంగా స్వామివారి కల్యాణానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ వసతి దేవాలయం వద్ద అందుబాటులో ఉన్నాయి. శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలతానికి ఆదివారం జరిగే శ్రీ మల్లికార్జున స్వామి వారి వార్షిక కళ్యాణోత్సవానికి వీరశైవ ఆగమ సాంప్రదాయ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ 1008, మహామండలేశ్వర్ డాక్టర్ మహంత్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ స్వామీజీ విచ్చేయుచున్నారు. స్వామివారి కల్యాణ మహోత్సవము ధర్మకర్తల మండలి, కార్యనిర్వాహణాధికారి, వీరశైవ అర్చక బృందం, ఒగ్గు పూజారులు, ఆలయ సిబ్బంది పర్యవేక్షణలో ఈ మహా ఘట్టం జరుగుచున్నది.

# గ్రామాన్ని అభివృద్ధి చేస్తా.. ఆశీర్వదించి ఓటు వేయండి: ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి అనురాధ లక్ష్మణ్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):ఒక్క అవకాశం ఇవ్వండి. గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి అనురాధ లక్ష్మణ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఇంటింటికి తిరుగుతూ బ్యాట్ గుర్తుకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించమని ఓటర్లను కోరారు. ప్రతి ఆడపడుచుకు పెళ్లి కానుకగా పసుపు, కుంకుమ ఆర్థిక సహాయం చేస్తానన్నారు. గ్రామ గేటు నుండి మేడిపల్లి గేట్ వరకు ప్రతి వీధికి సోలార్ లైట్లు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. శాంతి భద్రతల దృష్ట్యా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తానని వాగ్దానం చేశారు. ప్రజల సౌకర్యాల మేరకు నాలుగు జెట్ పంపులు ఏర్పాటు చేస్తానని పేర్కొన్నారు. రేషన్ పింఛన్ పై ప్రత్యేక దృష్టి చూపిస్తానన్నారు. పొద్దుటూరు నుండి లింగంపల్లి, హైటెక్ సిటీ వరకు చిలుకూరు బాలాజీ టెంపుల్ నుండి ప్రొద్దుటూరు వరకు బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు.గ్రామీణ బ్యాంకు, మీసేవ, ఏటీఎం ఏర్పాటు చేస్తానన్నారు. ఇళ్ల స్థలాలు లేని వారికి వంద గజాల స్థలం ఏర్పాటు చేస్తానన్నారు. గ్రామ ప్రజల ఆరోగ్యం కొరకై ఒక డాక్టర్ ను ఏర్పాటు చేస్తానని, ఆరు నెలలకు ఒకసారి మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తానని పేర్కొన్నారు. క్రీడాస్థలం ఏర్పాటు, క్రీడలను ప్రోత్సహించే విధంగా క్రికెట్, వాలీబాల్, కబడ్డీ కిట్లను అందిస్తానని, ప్రతి సంక్రాంతికి టోర్నమెంటులు నిర్వహిస్తానని చెప్పారు. యువతను ప్రోత్సహించే విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి కంప్యూటర్, కుట్టుమిషన్ లను ఏర్పాటు చేస్తానని, గ్రామం నుండి పదవ తరగతి ఫస్ట్ క్లాస్ లో పాస్ అయిన విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహం అందజేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల రవాణా అవసరాలకు బస్సు సౌకర్యం కలిపిస్తానని, దేవాలయాలు, ప్రార్థన మందిరాల పట్ల ప్రత్యేక శ్రద్ధ, ప్రతి పండగ అంగరంగ వైభవంగా నిర్వహిస్తానని సర్పంచ్ అభ్యర్థి మందుమూల అనురాధ లక్ష్మణ్ తెలియజేశారు.

# జింకల బీడు తండా సర్పంచ్ గా యువ నాయకుడు హనుమంతు..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 12 హైదరాబాద్ గోపాల్ పేట్ మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ ఎన్నికలు చాలా ప్రశాంతంగా జరిగాయి. యువ నాయకుడు జింకలబీడు తండా సర్పంచిగా పి. హనుమంత్ బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో ఘన విజయం సాధించారు. ఆయన సమీప అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ నిర్మలపై 32 ఓట్ల తేడాతో గెలుపు పొందారు. ఆ తండాలో నాలుగు వార్డు స్థానాలకు సభ్యులను గ్రామస్తులు ఎన్నుకున్నారు ఉపసర్పంచ్ గా మూడవత్ అనిని నియమించినట్లు వార్డు సభ్యులు తెలియజేశారు. మొత్తం మీద బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు నువ్వా నేనా అనే పోటీ తత్వంతో జరిగిన ఎన్నికల్లో పి హనుమంత్, విజయం సాధించారు. ఈ గెలుపుతో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామంలో సంబరాలు చేసుకున్నారు.

# చికిత్స పొందుతూ యువతి మృతి



మన సాక్షి గొంతుక న్యూస్ : పొన్నారం: మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం పొన్నారం గ్రామానికి చెందిన మాస్ అక్షర తన తల్లి మందలించడంతో మనస్థాపానికి గుర్రై గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది దాదాపు పది రోజులు కరీంనగర్ లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శుక్రవారం మరణించిందని రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్ తెలిపారు మృతురాలి తండ్రి సంతోష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు రామకృష్ణాపూర్ ఎస్సై జి రాజశేఖర్ తెలిపారు.

# నా గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే సేవకుడిగా అభివృద్ధి చేస్తా గ్రామ ప్రజలు బలపరిచిన జుట్టు శ్రీశైలం



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:చౌదర్ పల్లి గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీరుస్తానని చౌదర్ పల్లి గ్రామ ప్రజలు బలపరిచిన జుట్టు శ్రీశైలం తెలిపారు. శుక్రవారం గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా ఆయన మాట్లాడుతూ గతంలో గ్రామానికి అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేశానని, తెలిపారు. కొన్ని అవకాశాలు ఉన్న లేకున్నా, స్వలాభం కోసం ఆశపడకుండా, ఆశయం కోసం పని చేశానని, గ్రామంలో స్కూళ్లకు, దేవాలయాలకు, అంబేద్కర్ విగ్రహాలకు, వినాయక మండపాలకు, స్కూల్ విద్యార్థులకు జిమ్ము సామాగ్రి, క్రికెట్ సామాగ్రి, రోడ్డుకి ఇరువైపులా చెట్లు కొట్టించడం, రోడ్డుపై లైట్లు వేయడం, పదవి లేకుంటేనే ఇన్ని స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేశానని అన్నారు. రాజకీయంగా అనుభవ ఉందని, గ్రామ ప్రజలు అవకాశం ఇస్తే స్వంతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని, ఆశతో కాకుండా ఆశయంతో గ్రామ సర్పంచిగా పోటీ చేశానని, తెలిపారు.గ్రామ సర్పంచ్ గా గెలిస్తే మొదటగా సాగర్ హైవేపై చౌదర్ పల్లి కమాన్ నిర్మాణం, రోడ్డు వెడల్పు, గ్రామంలో సీసీ కెమెరాలు, గ్రామంలో అండర్ డ్రైనేజీ, సిసి రోడ్లు, కొంటూ పడిపోయి అస్తవ్యస్తంగా మారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సమస్యలు ఏ గవర్నమెంట్ ఉన్న లేకున్నా ముందుండి అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తారని అన్నారు. చౌదర్ పల్లి గ్రామ ప్రజలు ఆశీర్వదించి, ఆదరించి, సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే గ్రామానికి, గ్రంథాలయం, గ్రామ అభివృద్ధి కోసం, కృషి చేస్తానని, గ్రామ సర్పంచ్ గా ఎన్నుకుంటే ప్రజలకు ఎల్లకాలం రుణపడి ఉంటానని, కత్తెర గుర్తుపై ఓటేసి గెలిపించాలి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన తెలిపారు.

# గ్రామాభివృద్ధికి నిరంతర నిరంతర సేవకుడి గా పనిచేస్తా

## ఫుట్బాల్ గుర్తుపై ఓటేసి గెలిపించండి: సర్పంచ్ అభ్యర్థి తుల లత,మల్లేశం



జగిత్యాల జిల్లా డిసెంబర్ 13మన సాక్షి న్యూస్ ప్రతినిధిమీ వాడిని.మీలో ఒక్కడిని.మీ మధ్యే ఉంటూ ఆశీర్వదిస్తే అగ్గిమల్ల గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లి ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దుతానని, గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా తుల లత మల్లేశం పేర్కొన్నారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఫుట్బాల్ గుర్తుపై ఓటువేసి గెలిపిం చాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి అందరి సహకారం తీసుకొని అభివృద్ధి చేస్థానని తెలిపారు. అవకాశం ఇస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు. గ్రామంలో సిసి రోడ్లు పూర్తి చేయడంతో పాటు,డ్రైనేజి సమస్యలను శాశ్వత పరిష్కారం చూపించడంతో పాటు పరిశుభ్రతపై దృష్టి పెట్టి ఆరోగ్య గ్రామంగా తీర్చిదిద్దుతాన ని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో నిధులను గ్రామానికి తీసుకు వచ్చేందుకు కృషి చేస్తూ వారి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళుతామ న్నారు. గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం దిశగా ముందుకు సాగుతా అన్నారు.గ్రామంలో,మీ అందరి సహాకారంతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. గ్రామంలో ప్రధాన సమస్యలను గ్రామ పెద్దల సహకారం తీసుకొని అన్ని రంగాల్లో గ్రామాన్ని అభివృద్ధి పథంలో దూసుకు వెళ్లేందుకు నిరంతరం శ్రమిస్తానని తెలియజేశారు.



# గ్రామ అభివృద్ధి నా లక్ష్యం సర్పంచ్ అభ్యర్థి గడప రవీందర్

## గడప రవీందర్ కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

జగిత్యాల జిల్లా డిసెంబర్ 12 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధిజగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం లక్ష్మీపురం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గడప రవీందర్ ఇంటింటి ప్రచారాన్ని వేగవంతం చేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ,పార్టీలకు,కులమతాలకతీతంగా గ్రామాభివృద్ధి ద్యేయంగా,కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రవీందర్ గ్రామంలోని గడప గడపకు తిరుగుతూ,ఓటర్ మహాశ్రయులను తమ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుకోవడం జరిగింది.ఆశీర్వదించి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా అని కోరటం జరిగింది.అధికార పార్టీకి పట్టం కట్టండి అని లక్ష్మీపురం గ్రామ ప్రజలను అన్నా తమ్ముళ్లను,అక్కా చెల్లెళ్లను,గ్రామ పెద్దలను కోరుతున్న సర్పంచ్ అభ్యర్థి రవీందర్

# ఈశ్వర చారి కుటుంబాన్ని

## పరామర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్...





మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 12 హైదరాబాద్ ఇటీవల బీసీ రిజర్వేషన్ కోసం ఆత్మహత్య చేసుకున్న ఈశ్వరచారి కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ కాంగ్రెస్ సీనియర్ నేత వినయ్, బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరావత్రి అనిల్ఈశ్వరచారి కుటుంబానికి 5 లక్షల పరిహారం అందించిన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ ఈశ్వర చారి కుటుంబానికి ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



# జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహా అన్న సమర్పణ

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జనగామ పట్టణానికి చెందిన లోటస్ హాస్పిటల్ డాక్టర్ శ్రీమతి స్వప్న లింగమూర్తి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా ఆలేటి రాజు సారథ్యంలో జనగామ మాతా శిశు ఆసుపత్రి వద్ద వైద్యం కోసం వచ్చిన మాతృమూర్తులకు ప్రజలకు మహా అన్న సమర్పణ కార్యక్రమం నిర్వహించి ఘనంగా పెళ్లిరోజు వేడుకలు జరిపించారు.ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజు మాట్లాడుతూ ఈరోజు పెళ్లిరోజు వేడుకలు జరుపుకుంటున్న డాక్టర్ శ్రీమతి స్వప్న లింగమూర్తి అమ్మ ఫౌండేషన్ టీం తరఫున పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రతి ఒక్కరూ సందర్భం ఏదైనా కానీ ఆకలితో ఉన్నవారికి ఒక పూట ఆకలి తీర్చి జరుపుకోవాలని సమాజంలో మనలా జీవిస్తున్న నిరాశ్రయులకు అనాధలకు నిరుపేద కుటుంబాలకు చేయూతనందించి మానవత్వాన్ని చాటుకోవాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు.ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ రవి బింగి నరసింహులు,ఎండి అప్రోచ్ ఎండి యాకూబ్, పల్లె హరీష్,గోల్కొండ శ్రీను, కొయ్యడీ విశ్వ నాని,అరుణ్,రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్ అభ్యర్థి నీలం విజయలక్ష్మి కి పెరుగుతున్న మహిళల మద్దతు..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 12 హైదరాబాద్ ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం కాంగ్రెస్ బలపరిచిన నీలం విజయలక్ష్మి రాజు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి గ్రామ ప్రజల వద్దకు వెళ్లి మీ అమూల్యమైన ఓటును ఫుట్ బాల్ గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వేడుకున్నారు. ప్రజలతో విజయలక్ష్మి మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో నన్ను గెలిపిస్తే సర్పంచిగా ఎన్నికైన రోజు నుండి గ్రామ ప్రజల సంక్షేమం గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని ఆమె అన్నారు. గ్రామ ప్రజల నుండి ముఖ్యంగా మహిళల నుండి విశేషా స్పందన కనిపిస్తుంది. డిసెంబర్ 17న జరగబోయే ఎన్నికల్లో తమను గెలిపిస్తే గ్రామాభివృద్ధి తో పాటు విద్య వైద్యం కు అధిక ప్రాధాన్యత ఇస్తూ గ్రామ ప్రజల మౌలిక వసతులు కల్పిస్తామని ఆమె అన్నారు. క్రీడలను ప్రోత్సహిస్తూ క్రీడాకారులకు తగిన గుర్తింపుని ఇస్తామన్నారు. ప్రాథమిక ఉన్నత పాఠశాలల వద్ద సిసి రోడ్లు నిర్మించి డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేస్తామని ఆమె అన్నారు.అవసరం ఉన్నచోట అండర్ డ్రైనేజీ నిర్మిస్తామని గ్రంథాలయం ఏర్పాటు చేసి దేవాలయాల అభివృద్ధితో పాటు వీధిలైట్లు పరిశుభ్రత స్వచ్ఛత విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతామని ఆమె అన్నారు. ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో మహిళలు యువకులు, వృద్ధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉడుత సంగీత మహేందర్ మానగాని సాంబమూర్తి కిన్నెర ప్రేమ్ చంద్ కోడెపాక కుమార్ ఉడుత రాజేందర్ మానగాని రాకేష్ ఉడుత శ్రీనివాస్ గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికలపై డీసీపీ పర్యటన...

పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఅంతర్గాం పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్‌తో కలిసి ముర్మూర్, ఎల్లంపల్లి, గోలివాడ గ్రామాల్లో శుక్రవారం పర్యటించారు. గ్రామాల్లో ప్రజలు, గ్రామ పెద్దలు, పోటీ అభ్యర్థులతో సమావేశం నిర్వహించి పరిస్థితులను సమీక్షించారు.ఈ సందర్భంగా డీసీపీ రామ్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలు, అభ్యర్థులు పాటించాల్సిన నిబంధనలు, చేయవలసినవి, పూర్తిగా నివారించాల్సిన అంశాలను వివరించారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అత్యంత కీలకమని, వ్యక్తిగత విమర్శలు, ద్వేషపూరిత వ్యాఖ్యలు చేయకుండా అందరూ పరస్పర సమన్వయంతో వ్యవహరించాల్సిన అవసరాన్ని చెప్పారు. గ్రామాల్లో ఏదైనా మర్షణ వాతావరణం కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఎన్నికల నిబంధనలు గౌరవించి, పోలీసులకు సహకరిస్తే పోలింగ్ పూర్తిగా శాంతియుతంగా సాగుతుందని తెలిపారు. ఓటర్లను ప్రభావితం చేసే ఎలాంటి ప్రలోభాలకు పాల్పడరాదని హెచ్చరించారు. నియమాలు ఉల్లంఘిస్తే చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడం తప్పదని స్పష్టం చేశారు.అదనంగా ఎన్నికలు, ఫలితాల అనంతరం ఎలాంటి ర్యాలీలు, విజయోత్సవాలు, సమావేశాలకు అనుమతి లేదని పేర్కొన్నారు. ఇదంతా చట్టం అమల్లో ఉన్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ పోలీస్ సూచనలు పాటించి ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, అంతర్గాం ఎస్సై వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



# అర్జీ వన్ ఏరియా లో ఉన్న

## చెక్ పోస్ట్ ల వద్ద సమస్యలను పరిష్కరించండి.

గోదావరిఖని పట్టణం మన సాక్షి గొంతుకసింగరేణి మైన్స్ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ఆదేశాల మేరకు జూనియర్ ఇన్స్పెక్టర్ తో కలిసి చెక్ పోస్ట్ లను పరిశీలించిన ఏఐటియుసి నాయకులు.సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లో ఉన్న గనులు, డిపార్ట్మెంట్ ల పై ఉన్న చెక్ పోస్ట్ ల వద్ద ఉన్న సమస్యల పరిష్కారం కోసం గుర్తింపు సంఘం ఏఐటియుసి ఎస్ అండ్ పి సి డిపార్ట్మెంట్ కార్యదర్శి రెడ్డి వెంకట్ స్వామి జూనియర్ ఇన్స్పెక్టర్ చంద శ్రీనివాస్, సీనియర్ సెక్యూరిటీ గార్డు రాధా కృష్ణ తో కలిసి పరిశీలించి ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి కి వివరించి పరిష్కారం చేయాలని కోరడం జరిగిందని వెంకట స్వామి ఒక ప్రకటన లో పేర్కొన్నారు. శుక్రవారం ఏరియా లోని చెక్ పోస్ట్ లను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గుర్తింపు సంఘం ఏఐటియుసి అభ్యర్థన మేరకు ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి అన్ని సెక్యూరిటీ పోస్టుల్లో ఉన్న సమస్యలను తెలుసుకొని తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని తెలిపారని ఆయన అన్నారు. సెక్యూరిటీ పోస్టుల్లో ఉన్నటువంటి సమస్యలను అక్కడ విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బందిని అడిగి తెలుసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. ఇట్టి సమస్యలపై ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ తో చర్చించడం జరిగిందని ఆయన అన్నారు. అన్ని చెక్ పోస్టులను ఆధునికరించె విధంగా రంగులు వేయడం జరుగుతుందని మరియు టైల్స్ తో ఫ్లోర్ లు వేయడం, ప్రతిరోజు క్లీనింగ్ చేయడం జరుగుతుందని సెక్యూరిటీ ఆఫీసర్ తెలిపారాని, అదేవిధంగా మైన్స్ లో సెకండ్ పోస్టుల్లో ప్రవేట్ సెక్యూరిటీ గార్డ్స్ ని ఇచ్చేందుకు అంగీకరించారని , అన్ని చెక్ పోస్ట్ లల్లో ఫర్నిచర్ అతి త్వరలో వచ్చే విధంగా ఏర్పాటు చేస్తామని సెక్యూరిటీ ఆఫీసర్ హామీ ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కొన్ని చెక్ పోస్టులలో లైటింగ్ సరిగా లేనందువల్ల ఎక్కడైతే లైటింగ్ తక్కువ ఉందో ఆ పోస్టులలో కూడా లైటింగ్ వేసేందుకు అంగీకరించారని ఆయన అన్నారు. అదేవిధంగా కొన్ని పోస్టులలో బుష్ కటింగ్ చేసి లిజనింగ్ అనుకూలంగా ఉండే విధంగా చేస్తామని హామీ ఇచ్చినారని , ఓసిపి 5 చెక్ పోస్ట్ లో బూమ్ బ్యారియర్ ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగిందని , ఓసిపి 5 లో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డు పోస్టులలో మొబైల్ పోస్టులను ఏర్పాటు చేయడానికి సెక్యూరిటీ ఆఫీసర్ అంగీకరించినారని వెంకటస్వామి ఒక ప్రకటన లో పేర్కొన్నారు.

# ఎల్కలపల్లి గ్రామంలో ధర్మపాలన కోసం

## ఆడబిడ్డ ముందడుగు మద్యం రాజకీయాలకు సవాల్

గోదావరిఖని పట్టణం. మన సాక్షి గొంతుకపాలకుర్తి మండలం. గ్రామము.ఎల్కలపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి సాధారణ కుటుంబానికి చెందిన ఒక ఆడబిడ్డ ధైర్యమైన ముందడుగు వేస్తోంది. రాజకీయ హేమాహేమీల మధ్య నిలబడి, డబ్బు%-%మద్యం ప్రభావం లేకుండా కేవలం ప్రజాసేవ అనే ఒకే ధర్మంతో ఈ పోరులో అడుగుపెట్టింది..గ్రామ అభివృద్ధి, నిరుద్యోగ యువత భవిష్యత్తు, రైతుల సంక్షేమం మరియు మహిళల గౌరవం కోసం తన వంతు బాధ్యతను నిర్వర్తించాలనే సంకల్పంతో ప్రజల ఆశీస్సులు కావాలని ఆశగా ముందుకు వస్తుంది. “డబ్బు మద్యాన్ని గెలిపించాలా? లేక ధర్మాన్ని గెలిపించాలా?” అన్న ప్రశ్న ఇప్పుడు ప్రజల చేతుల్లోనే ఉంది...స్వచ్ఛమైన పాలన కోసం, నిష్ఠతో పనిచేసే నాయకత్వం కోసం ఈ ఆడబిడ్డను ఆశీర్వదించి ధర్మపక్షాన నిలవాలని ఎల్కలపల్లి ప్రజలను కోరుతున్నా మీ వడ్లకొండ వెన్నెల.....



# ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తా

జగిత్యాల జిల్లా డిసెంబర్ 12 మన సాక్షి గొంతుక న్యూస్ గొల్లపెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా సర్పంచ్ ఎన్నికలలో బరిలో ముస్కు దీప్తి,నిశాంత్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థిగా నిలబడిన ముస్కు దీప్తి నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, స్థానికంగా ఉండి గ్రామ సమస్యలపై అవగాహన కలిగిన వ్యక్తిగా నన్ను ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధికి ముందుండి నడిపిస్తానని హామీ ఇచ్చారు. గ్రామం అభివృద్ధి చెందినప్పుడే జిల్లాలు, రాష్ట్ర, దేశం అభివృద్ధి చెందినట్టు అని గ్రామస్థాయి నుండి అభివృద్ధి నడిపించాల్సిన బాధ్యత సర్పంచ్ పై ఉంటుందని ఆ బాధ్యతను తనకు ఓటు వేసి ప్రజలు గెలిపిస్తే తాను తీసుకొని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. గ్రామంలో ఉన్న అందరికీ ముస్కు దీప్తి,నిశాంత్ రెడ్డి అని పిలిస్తే పలుకుతానాన్ని సమస్య ఏదైనా పరిష్కారానికి మార్గం చూపే వ్యక్తిగా నడుచుకుంటానని, ముఖ్యంగా ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందే విధంగా చూస్తానని ఈ సందరరేగా అన్నారు. గొల్లపెల్లి గ్రామ ప్రజలు ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించి నమ్మకంతో తనకు ఓటు వేసి గెలిపించాలని వేడుకున్నారు.



# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి.

### ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్ నర్సింహారెడ్డి.

జగిత్యాల జిల్లా డిసెంబర్ 13 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్) ధర్మపురి నియోజకవర్గంలోని మండలాలలో 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మేరకు జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ సూచన మేరకు ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్ నరసింహారెడ్డి గొల్లపెల్లి ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి సర్కిల్ సిబ్బంది తో కలిసి గొల్లపెల్లి మండలం గుంజపడుగు గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ ఎలక్షన్స్ నీ ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలి ఓటు హక్కు నీ సద్వినియోగం చేసుకోవాలి అని చెప్పడం జరిగింది. ఇందులో భాగంగా పాల్గొన్న సిబ్బంది వెల్గటూర్ ఎస్సై ఉదయ్ కుమార్, ధర్మపురి ఎస్సై మహేష్, బుగ్గారం ఎస్సై సతీస్,ధర్మపురి ఎస్సై 2 రవీందర్ కుమార్, సర్కిల్ సిబ్బంది తో కలిసి పాల్గొన్నారు.



# నందివనపర్తి ప్రజల ఆశీర్వాదం నాకు కావాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం: యాచారం మండలం నందివనపర్తి గ్రామ ప్రజలు బ్యాట్ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి తెలగమల్ల రవీందర్ గ్రామ ప్రజలను ఆశీర్వదించి గెలిపించమని కోరారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని,త్రాగునీరు సమస్య పరిష్కారం, డ్రైనేజీ పరిశుభ్రత,నిరంతర కరెంట్ సరఫరా, చెత్త సేకరణలో క్రమబద్ధత,గ్రామంలో రహదారులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచడం,పంచాయతీ కార్యాలయంలో సర్టిఫికెట్లు ఆలస్యం లేకుండా సత్వరం అందించే విధంగా వ్యవస్థను పటిష్టం చేయడం, పాలనలో 100 శాతం పారదర్శకత పాటించడం తన ప్రధాన లక్ష్యాలని తెలిపారు.పార్టీకి అతీతంగా అందరినీ కలుపుకొని గ్రామాభివృద్ధే ఏకైక ధ్యేయంగా పనిచేస్తానని,గ్రామ ప్రజలందరూ నా ప్రాణం నేను మీ సేవకు సిద్ధంగా ఉన్నాను,నన్ను గెలిపించి సేవ చేసే భాగ్యాన్ని ఇవ్వండి అని కోరారు.






# ప్రచారంలో దూసుకుపోతున్న నల్ల నీరజ సతీష్ రెడ్డి

### స్పానర్ గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించండి.

జగిత్యాల జిల్లా డిసెంబర్ 11 మన సాక్షి గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపెల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి నల్ల నీరజ, సతీష్ రెడ్డి ప్రచారాన్ని జోరుగా సాగిస్తున్నారు. గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటానని హామీ ఇస్తున్నారు. గొల్లపెల్లి గ్రామ అభివృద్ధి జరగాలంటే స్పానర్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి, తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను నల్ల నీరజ, సతీష్ రెడ్డి కోరుకుంటున్నారు

# కత్తెర గెలుపు, గ్రామ అభివృద్ధికి మలుపు: ప్రచారంలో దూసుకుపోతున్న, యువ,కాంగ్రెస్ నాయకులు:

సత్తుపల్లి డిసెంబర్ 12 మన సాక్షి న్యూస్: సత్తుపల్లి నియోజకవర్గం లో, సిద్ధారం గ్రామంలో, ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్, అనుచరులుగా, గుర్తింపు పొందిన కాంగ్రెస్ పార్టీ, నాయకులు, గాది చెన్నారావు ఐ. శ్రీను. పింగిలి సామేలు,కమలపాషా, మట్ట చెన్నారావు గోలమూడి మధుబాబు కొండ వినయ్ కుమార్, గుత్తా వసంతరావు మరిడి రామారావు. సర్పంచ్ అభ్యర్థి తోటకూర లక్ష్మణరావు ప్రచారంలో ,దూసుకుపోతున్నారు. మూడో విడత ఎన్నికల్లో భాగంగా, సిద్ధారం గ్రామంలో, ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుంది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గ్రామంలో పేరుకుపోయిన సమస్యలు తనను ఎన్నుకున్న వెంటనే దశలవారీగా పరిష్కరిస్తానని, డాక్టర్ ఎమ్మెల్యే మట్టా దయానంద రాగమై, సహకారంతో గ్రామాన్ని మొదటి స్థానంగా నిలుపుతానని డ్రైనేజ్ నీరు రోడ్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపి పరిష్కార దిశగా ప్రయత్నం చేస్తానని, ప్రచారంలో చెప్పుకొచ్చారు ఈ కార్యక్రమంలో, నల్లంటి రాంబాబు, తాళ్ల రాజేంద్ర, గోలమూడి కృష్ణయ్య, కెమెరా,రాంబాబు, తోటకూర శివ ప్రసాద్, ఆముదాల వెంకటేశ్వరరావు, పుష్ప రాధా గ్రామ ప్రజలు మహిళలు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# డాక్టర్:మట్టా రాఘమై దయానంద్

### అనుచరుల ఆధ్వర్యంలో,ఇంటింటి ప్రచారంలో, పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

సత్తుపల్లి డిసెంబర్ 12, మన సాక్షి న్యూస్:సత్తుపల్లి మండలం, సిద్దారం,గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన, సర్పంచ్ :అభ్యర్థి తోటకూరి లక్ష్మణరావు.దయానంద్ రాగమై అనుచరులు, ఆధ్వర్యంలో, ఇంటింటి ప్రచారాన్ని వేగవంతం చేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ,పార్టీలకు,కులమతాలకతీతంగా గ్రామాభివృద్ధి ధ్యేయంగా,కాంగ్రెస్ పార్టీ బలపరిచిన, అభ్యర్థులు, గ్రామంలోని గడప గడపకు తిరుగుతూ,ఓటర్ మహాశ్రయులను తమ అమూల్యమైన ఓటు, కత్తెర,గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుకోవడం జరిగింది.ఆశీర్వదించి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా అని కోరటం జరిగింది.అధికార పార్టీకి పట్టం కట్టండి అని, సిద్దారం,గ్రామ ప్రజలను అన్నా తమ్ముళ్లను,అక్కా చెల్లెళ్లను,గ్రామ పెద్దలను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు ,గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ వార్డు అభ్యర్థులు మరియు నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

